www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

సోమవారం 9, సెప్టెంబర్ 2024 పేజీలు : 5

## మారనున్న వేములవాడ రూపురేఖలు

- తీరనున్న వేములవాడ వాసులు, రాజన్న భక్తుల కష్టాలు...!
- ఇక ట్రాఫిక్ కష్టాలు దూరం
- నెరవేరనున్న కల
- రోడ్డు వెడల్పు పనులకు శ్రీకారం
- మారనున్న పట్టణ రూపురేఖలు, ఆలయం, పరిసరాలు

2లో..

**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ (అక్షరం న్యూస్):** ఎన్నో ఏండ్ల నాటికల నెరవేరనుంది. వేములవాడ పట్టణవాసులు, రాజన్న భక్తులకు ట్రాఫిక్ కష్టాలు దూరం కానున్నాయి. మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయి. వేములవాడ మూలవాగు బ్రిడ్జి నుంచి ఆలయం దాకా రోడ్డు వెడల్పు పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషి తో విస్తరణ పనులకు మోక్షం లభించింది. భూ సేకరణ సంబంధించి నోటిఫికేషన్ జారీ అయింది. శనివారం తెలంగాణ ప్రభుత్వం, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయం వారు భూ సేకరణ నిమిత్తం ప్రకటన విడుదల చేశారు.





## ముంపు ప్రాంతాలను అప్రమత్తం చేయాలి

- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- మున్నేరు వాగు పొంగి పొర్లే అవకాశం ఉండడంతో ఖమ్మం జిల్లాకు హుటాహుటిన బయలుదేరిన ఉప ముఖ్యమంత్రి

**ఖమ్మం/తల్లాడ ( అక్షరంన్యూస్):** మరోసారి ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హుటాహుటిన ఖమ్మం జిల్లాకు బయలుదేరారు. ఇప్పటికే జిల్లాలో 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించడంతో మున్నేరు వాగుకి మరోసారి వరద ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం అప్రమత్తం చేయాలని ఉపముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మున్నేరు వాగుకి భారీగా వరద వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలని సురక్షిత ప్రాంతాలకు మిగతా2 లో..

## ఇది ప్రజల ప్రభుత్వం..

2లో..

- ✦ వరద బాధితుల కోసం ఎంత ఖర్చైనా వెనుకడం..
- ✦ ఖమ్మం జిల్లాను ముంచెత్తుతున్న వర్షాలు...
- ✦ పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- ✦ కట్టలు తెగుతున్న చెరువులు
- ✦ భారీగా ముంపుకు గురైన పంట పొలాలు ఇండ్లు..
- ✦ రెండు రోజులపాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో డిప్యూటీ సీఎం విస్తృత పర్యటన ..
- ✦ గండ్లు పడ్డ బ్రిడ్జిల గోడలపై నుంచి ధైర్యంగా నడుచుకుంటూ వెళ్లిన ఉపముఖ్యమంత్రి
- ✦ దెబ్బతిన్న రహదారులు, బ్రిడ్జిలు, చెరువుల పునర్నిర్మాణానికి అంచనాలు రూపొందించాలంటూ ఆదేశాలు
- ✦ వరద ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందిన బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున చెక్కుల పంపిణీ...

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాలతో జిల్లా మొత్తం అతలాకుతలం ఆవుతుంది. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం రాత్రి వరకు జిల్లాలో భారీ వర్షం కురుస్తున్న ప్రజలను పరామర్శించడంలోనూ వారి కష్టాలు తెలుసుకోవడంలోనూ వారి ఇబ్బందులు తీర్చేందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. అత్యంత సాహసోపేతంగా ముందుకు సాగారు. అడుగడుగునా బాధితులకు భరోసా కల్పిస్తూ.. అధికారులకు ఆదేశాలు ఇస్తూ ముందుకు వెళ్లారు. గండ్లు పడ్డ రహదారి గోడ పైనుంచి ముందుకు వెళుతూ నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. శనివారం రాత్రి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఖమ్మం జిల్లా కేంద్రంలో నేరు ప్రభావిత ప్రాంతాలను, పునరావాస కేంద్రాలను పరిశీలించారు. బాధితులతో ముఖాముఖి మాట్లాడి ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆహారం వైద్యం మంచినీళ్ల అందుతున్న తీరుపై ఆరా తీశారు.



## ఈ తరం యువతకు ఆదర్శం..

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** ప్రపంచంలోనే యంగెస్ట్ ఏఐ సర్టిఫైడ్ గా గుర్తింపు తెచ్చుకున్న సిద్ధార్థ నంద్యాల లాంటి యువకులు ఈ తరం యువతకు ఆదర్శం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో త్వరలో ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో ఏఐ విభాగంలో సేవలు అందిస్తానని సిద్ధార్థ చెప్పడం గర్వించదగ్గ విషయం అమెరికాలో స్థిరపడ్డ ప్రవాస భారతీయుడు సిద్ధార్థ నంద్యాల స్టెమ్ ఐటీ టెక్ సంస్థకు సీఈఓగా పనిచేస్తున్నారు.ఇటీవల హైదరాబాద్ లో జరిగిన ఏఐ గ్లోబల్ సమ్మిట్ లో సిద్ధార్థ్ నంద్యాల పాల్గొన్నారు.

## యంగ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవ వేడుకలు





**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/సెప్టెంబర్ 8(అక్షర న్యూస్):** గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద యంగ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 20 వ వినాయక నవరాత్రి వార్షికోత్సవ సందర్భంగా యంగ్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆశయ గారి చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా వినాయకునికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించడం జరిగింది ఇట్టి పూజా కార్యక్రమంలో స్థానిక రక్షక బథాధికారి రామ్మోహన్ పాల్గొని వినాయకుని దర్శించుకున్నారు ఈ సందర్భంగా సంఘ సభ్యులు హమీద్ మాట్లాడుతూ గడిచిన 20 సంవత్సరాల నుంచి యంగ్ లయన్స్ క్లబ్ సంఘ సభ్యులు ప్రతి ఏటా వినాయకుడి నవరాత్రి ఉత్సవాన్ని పురస్కరించుకుని సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వినాయకుడి నవరాత్రి ఉత్సవాలే కాకుండా గడిచిన 20 సంవత్సరాల నుంచి సమాజ సేవలో ముందుండి పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన ఘనత యంగ్ లయన్స్ క్లబ్ కు చెందుతుందని గుర్తు చేశారు రానున్న రోజుల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలను అట్టహాసంగా నిర్వహించడానికి మరియు మరిన్ని సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు అందులో భాగంగా శుక్రవారం రోజున సాయంత్రం నాలుగు గంటల సెప్టెంబర్ 13వనుండి మండల స్థాయి ప్రతిభ ప్రజ్ఞవ పోటీలు నిర్వహిస్తున్నారని. సెప్టెంబర్15 ఆదివారం రోజున మధ్యాహ్నం12 గంటలకు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఇట్టి పూజా కార్యక్రమంలో సంఘ సభ్యులు లక్షణ్ గౌడ్. ముత్యాల దేవిరెడ్డి. అన్నం కృష్ణమూర్తి. ఎల్లె దేవానంద్. సౌదరి రాజు. గుడి కాడి కుమార్. అవినాష్. హరీష్ బట్టు సాయి. ముధం నరేష్. శివంది శివ. బచ్చుశివ. అజ్మత్. దినేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

## భారీ వర్షాల కారణంగా ప్రజావాణి రద్దు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్/ 8 సెప్టెంబర్:** జిల్లా కలెక్టరేట్లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రద్దు చేయడం జరిగిందని చెప్పారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి రేపటి ప్రజావాణి కార్యక్రమానికి రావద్దని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే భారీ వర్షాల కారణంగా వర్షాలు బాగా కురిస్తే లోతట్టి ప్రాంత ప్రజలు ముందుగానే వేరేచోట్లకు వెళ్ళిపోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రులు



**- గుగులోతు నాగేశ్వరరావు లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో గణేష్ విగ్రహం, డిజె సౌండ్ సిస్టం బాక్సులను వితరణ..**

**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్):** గణేష్ ఉత్సవ కమిటీ ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్నారు. కొనిజర్ల మండల పరిధిలోని ఉప్పల్ చెలక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు నాగేశ్వరరావు లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో 10000 రూపాయలు గణేష్ విగ్రహం, 20000 వేల రూపాయల డీజే సౌండ్ సిస్టం బాక్సులను ఉప్పల్ చెలక గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీలకు అందించారు. ఈ సందర్భంగా గుగులోతు నాగేశ్వరరావు మాట్లాడుతూ...ఎటువంటి విఘ్నాలు లేకుండా విఘ్నేశ్వరుడు పూజ కనివిని ఎరుగని రీతిలో జరుపుకుంటున్న నేటి రోజు కూడ అత్యంత శోభయామానంగా గణపతిని పూజించి అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో వుండాలని భక్తితో గణనాధున్ని వేడుకున్నారు. ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ చెలక గ్రామ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలపై పెరుగుతున్న హింసాత్మక ఘటనలు తీవ్ర ఆందోళన గురిచేస్తున్నాయి



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్):** 'నైతికతే నిజమైన స్వేచ్ఛ' మహిళా విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి 30 వరకు దేశవ్యాప్తంగా జరిగే జాగృతి ఉద్యమంలో భాగంగా ఆదివారం జమాఅతె ఇస్లామీ హింద్ ఇంద్రనగర్ శాఖ ఆధ్వర్యంలో మహిళా విద్యావేత్తలతో నిర్వహించిన సింపోజియం లో ఇంద్రానగర్ అధ్యక్షురాలు హుస్సేన్ బి మాట్లాడుతూ ప్రస్తుతం మనదేశంలో మహిళల పట్ల ఉన్న సామాజిక అసమానతలు, పురుషాధిపత్యం, పక్షపాతం, వివక్షలు ఈ సమస్యలను మరింత క్లిష్టతరం చేస్తున్నాయి. ముఖ్యంగా అణగారిన వర్గాలు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, వికలాంగ మహిళలపై జరిగే లైంగిక హింస విషయంలో మరింత ఆందోళనకు గురి చేస్తోంది. కోల్‌కతాలోని ఆర్జీ కార్ ఆసుపత్రిలో జరిగిన హత్యాచారం కేసు, బీహార్‌లోని గోపాల్‌పూర్‌లో 14 ఏళ్ల దళిత బాలికపై జరిగిన గ్యాంగ్ రేప్, హత్య, ఉత్తరాఖండ్‌లోని ఉదమ్ సింగ్ నగర్‌లో ఒక ముస్లిం నర్సుపై జరిగిన అత్యాచారం, హత్య, మహారాష్ట్రలోని బద్లాపూర్‌లో ఒక పాఠశాలలో ఇద్దరు కిండర్ గార్టెన్ చదివే చిన్నారులపై జరిగిన లైంగిక దాడి లాంటి ఘటనలు మన దేశంలో మహిళల పట్ల వైఖరి ఎంత తీవ్రంగా ఉందో చూపిస్తున్నాయి అన్నారు. సోషల్ వర్కర్స్ నాగమణి మాట్లాడుతూ నైతిక విలువలను ఆడపిల్లలతో సమానంగా మగ పిల్లలకు కూడా నేర్పవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉందన్నారు. అదేవిధంగా ఆడపిల్లలకు ధైర్యాన్ని నేర్పాల్సిన బాధ్యత కూడా ఉందన్నారు. సమాజంలో మార్పు కోసం మన అందరం కృషి చేయాలని అన్నారు. నేటి పరిస్థితుల్లో జమాఅతె ఇస్లామీ హింద్ మహిళా విభాగం నిర్వహించే జాగృతి ఉద్యమం చాలా అభినందనీయమని అన్నారు. మైనార్టీ కాలేజ్ లెక్చరర్ సల్మా మాట్లాడుతూ నిజమైన స్వేచ్ఛ అంతర్లీనంగా నైతికతతో ముడిపడి ఉంది. నైతికత లేని స్వేచ్ఛ దారం లేని గాలిపటం లాంటిది– ప్రతి తుఫానుకు అది చెదిరిపోయి దుర్బలంగా మారుతుంది. స్వేచ్ఛా పోరాటంలో నైతికత లేకపోవడం అణచివేతకు, దౌర్జన్యానికి దారి తీస్తుంది. ఒక రకమైన అన్యాయాన్ని మరొకదానికి ప్రత్యామ్నాయంగా చేస్తుంది. నైతికత మన నిర్ణయాలకు పునాదిని ఏర్పరుస్తుంది. ఆ పునాది న్యాయం, ధర్మ సూత్రాలకు అనుగుణంగా ఉండేలా చూస్తుంది. వ్యక్తులు, సమాజాలు నైతిక విలువలను పాటిస్తే సామరస్యంగా, పరస్పర గౌరవంతో జీవించగలిగే వాతావరణం సృష్టించుకోవచ్చు అన్నారు. చివరిగా క్యాంపియన్ కన్వీనర్ నాజియా మాట్లాడుతూ అనైతిక కార్యకలాపాలకు అనుకూలంగా చట్టాలను రూపొందించడం కూడా సమాజంలో నేరాలు వేగంగా వ్యాప్తి చెందడానికి దోహదం చేస్తోంది. ఈ మూల కారణాన్ని (నైతిక విలువల క్షీణత) పరిష్కరించడం ద్వారా మాత్రమే మనం సమాజంలో అర్థవంతమైన మార్పును తీసుకురాగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు ఆరిఫా జహెరా , సుశీల,రజిని ,నవ్య, ఉమా గారు. ఫాతిమా జబీన్, ఆయేషా సిద్ధిఖ , నీలోఫర్ ,వసీమా, లుబ్నా, సాలెహ బేగం... తదితరులు పాల్గొన్నారు.




# ప్రతీ ఇంటికి వరద సాయం

**బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటిది..**

**క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి**

**తీర్థాల గ్రామంలో బాధిత కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ..**



ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 8 (అక్షరంన్యూస్): ఖమ్మం రూరల్ :పాలేరు నియోజకవర్గంలో వరద ముంపునకు గురైన ప్రతి ఇంటికీ వరదసాయం అందిస్తామని, బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటి తీసుకున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఇస్తున్న నిత్యావసరాల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్పపీడనం కారణంగా విస్తారంగా వర్షాలు పడటంతో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలు మున్నేరు ముంపునకు గురయ్యాయన్నారు. నష్టపోయిన ప్రతీ కుటుంబానికి రెండు మూడు రోజుల్లో ఆసరా అందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సాయంతో పాటు మంత్రి పొంగులేటి సాయం కూడా బాధిత కుటుంబాలకు అందుతుందని హామీ ఇచ్చారు. అనంతరం తీర్థాల కూడలి సమీపంలోని మున్నేరు వరద ఉధృతి తీరు పరిశీలించారు. క్రమక్రమంగా ఉధృతి తగ్గుతుందని ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఇన్ స్పెక్టర్ ముస్కా రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, బోడా వెంకన్న, కృష్ణయ్య, మంజ్యా, సేవియా, భద్రయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# వరద బాధితులకు నిత్యావసర కిట్లు అందజేత







**- మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు ఐ.టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మున్నేరు వరద బాధితులకు**
**- నిత్యవసర సరుకుల కిట్లు అందజేసిన హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఎంటర్ ప్రైజేస్ అసోసియేషన్**
**- రూ. 3 కోట్లతో మొత్తం 10,000 కిట్లు అందజేసిన సాఫ్ట్వేర్**
**- కిట్లతో హైదరాబాద్ నుండి ఖమ్మంకు బయలుదేరిన వాహనాలు**

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 8( అక్షరంన్యూస్):** హైదరబాద్: గత వారం కురిసిన భారీ వర్షాలకు మున్నేరు వాగు పొంగి ఖమ్మం పట్టణంలోని చాలా ప్రాంతాలు ముంపునకు గురి అయ్యాయి. ప్రజలు చాలా రకాలుగా నష్టపోయారు. ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటున్న సమయంలో ప్రైవేట్ సంస్థలు కూడా తమ వంతు బాధ్యతగా ప్రజలకు నిత్యవసర సరుకులు అందజేస్తు వారి మానవతా దృక్పథాన్ని చాటుతున్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు, ఐ.టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఎంటర్ ప్రైజేస్ అసోసియేషన్ వారు ఖమ్మం మున్నేరు వరద బాధితుల కోసం తమ సంస్థ తరపున నిత్యవసర కిట్లు అందచేయడం జరిగింది. రూ. 3000 విలువ చేసే ఈ కిట్లలో ప్రజలకు కావాల్సిన బియ్యం, పప్పులు, నూనే ప్యాకేట్లు, చక్కెర, ఉప్పు, కారం లాంటి నిత్యవసర సరుకులతో పాటు టవల్స్ కూడా కిట్లలో పెట్టి పంపడం జరిగింది. మొత్తం 3 కోట్ల రూపాయలతో 10,000 కిట్లను ఈ రోజు సెక్రటేరియేట్ ప్రాంగణం నుంచి ఖమ్మంకి వాహనాలు బయలుదేరడం జరిగింది. ఖమ్మంకు చేరిన వెంటనే ఈ కిట్లను వరద భాదితులకు సక్రమంగా అందేలా ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా జిల్లా అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇలాంటి క్లిష్ట సమయంలో మంత్రి శ్రీధర్ బాబు చొరవతో కిట్లు సరఫరా చేయడానికి ముందుకు వచ్చిన సాఫ్ట్వేర్ ప్రతినిధులకు ప్రభుత్వం తరపున, ఖమ్మం ప్రజల తరపున ధన్యావాదాలు తెలియజేశారు. ఈ ఆపత్కాలంలో మరిన్ని ప్రైవేట్ సంస్థలు, దాతలు ముందుకు వచ్చి ప్రజలను ఆదుకోవడములో ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# రఘునాధపల్లి మండలంలో ఘనంగా వినాయకచవితి వేడుకలు





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు08:** వినాయకచవితి వేడుకలు మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక మండపాలను విద్యుత్ దీపాల అలంకారణతో అందంగా తీర్చిదిద్ది గణేష్ నవరాత్రులను ప్రారంభించారు. గణనాథున్ని ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు పాల్గొని గణేష్ ని ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని భగవంతుని ఆశీస్సులు అందుకున్నారు అదేవిధంగా,మండల కేంద్రంలోని వాసవి భవన్ లో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అర్చకులు చవితి మహత్యాన్ని వివరించారు. మండల కేంద్రంలోని బ్యాంకు స్ట్రీట్లో ఏర్పాటు చేసి వినాయకుడి విగ్రహానికి కోళ్ల సూర్యతేజ రూ.81వేల500 అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు కోళ్ల రవిగౌడ్, తాజా మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్మణికంఠ, కూరెల్లి పెద్ద ఉపేందర్, పడకంటి రవీందర్, మొగుళ్లపల్లి నాగరాజు, కోళ్ల సాయికుమార్, సానాది అశోక్, పిండిప్రోలు శ్రీనివాస శర్మ కూరెళ్ల పెద్దఉపేందర్, మినుముల యాదవరెడ్డి, కందుల అనిల్, కవిత, మినుముల పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

